ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 18.09.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పండగల సమయంలో స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

2. న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగే మంథన్ 2025 జాతీయ సదస్సు ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ప్రారంభిస్తారు.

3. బ్యాలెట్ పేపర్లను చదివేందుకు మరింత వీలు కల్పిస్తూ మార్గదర్శకాలను సవరించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.

**4.** ఆసియా టి20 కప్ క్రికెట్ లో భాగంగా, నిన్న జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్లో పాకిస్తాన్ 41 పరుగుల తేడాతో యుఏఈ పై విజయం సాధించింది.

**PM-MP SWADESHI**

పండగల సమయంలో స్వదేశీ వస్తువులనే ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. నిన్న మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో పండగలను ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడారు. పౌరులు కొనేది లేదా అమ్మే ప్రతీది స్వదేశీయంగా తయారు చేసినవే అని నిర్ధారించుకోవాలని ప్రజలను కోరారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర్యానికి స్వదేశీని ఒక సాధనంగా ఉపయోగించారని గుర్తుచేసుకుంటూ , స్వదేశీ ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశానికి పునాదిగా మారాలని అన్నారు. ప్రజలు స్వదేశీ

ఉత్పత్తుల పట్ల గర్వపడినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుందని ప్రధానమంత్రి వివరించారు.

NSD

## RAJNATH-MANTHAN 2025

న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగే మంథన్ 2025 జాతీయ సదస్సు ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ప్రారంభిస్తారు. "వికసిత్ భారత్ 2047 కు వ్యూహాత్మక ప్రణాళిక " అనే ఇతివృత్తంతో ఈ సదస్సును డిఫెన్స్ ఎస్టేట్స్ డైరెక్టరేట్ జనరల్ నిర్వహిస్తోంది. ఈ సదస్సు రక్షణ, భూ నిర్వహణలో అధునాతన డిజిటల్ సాధనాలు , సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించడంపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు , నిపుణులు పాల్గొంటారు. రక్షణ రంగంలో భూ నిర్వహణ భవిష్యత్తు , తదితర కీలక అంశాలపై చర్చలు జరుపుతారు.

NSD

### PM MP VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న మధ్యప్రదేశ్, ధార్ లో స్వస్థ్ నారి, సశక్త్ పరివార్ ప్రచారాన్ని ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ప్రధానమంత్రి ఏకీకృత జౌళి ఉద్యానవనం కు ఆయన శంకుస్థాపన చేశారు. దీంతో పాటు 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ ను ప్రధానమంత్రి ప్రారంభించారు. స్వస్థ్ నారి , సశక్త్ పరివార్ ప్రచారంలో భాగంగా , దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 నాటికి లక్షకు పైగా ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరాలు మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , మందులను అందిస్తాయని పేర్కొన్నారు. శిబిరాలలో ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి ప్రజలను కోరారు. PM MITRA పార్కుతో దేశంలోని జౌళి పరిశ్రమకు కొత్త ఊతం లభిస్తుందని కూడా ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**బైట్ ... మోదీ**

NSD

**SITHARAMAN-VIKSIT BHARAT**

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా దేశం వేగంగా ముందుకు సాగుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. నిన్న ఆంధ్రప్రదేశ్ , విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ సామర్థ్య కేంద్రాలు (GCC) వ్యాపార శిఖరాగ్ర సదస్సులో నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... ఈ కేంద్రాలు దేశ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విశాఖపట్నంలో GCC ల ఏర్పాటును మంత్రి స్వాగతిస్తూ , ఇది సానుకూల పరిణామమని అభివర్ణించారు. మానవ వనరులు , నైపుణ్యాల వినియోగం పెరుగుతుందని కూడా నిర్మలా సీతారామన్ తెలిపారు.

NSD

**REV SHAH- SEVA PAKHWADA**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న న్యూఢిల్లీలో ఒక వెయ్యి 723 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. సేవా పక్వాడలో భాగంగా ఈ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా త్యాగరాజ స్టేడియంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ అమిత్ షా... ఈ పథకాలు ఢిల్లీ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. గత పదకొండేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 60 కోట్ల మంది పేదలకు సౌకర్యాలు కల్పించారని, 25 కోట్ల మంది దారిద్ర్య రేఖకు పైకి ఎదగడానికి సహాయపడ్డారని అన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉందని , ఆర్థిక వ్యవస్థ పటిష్టమైందని అమిత్ షా పేర్కొన్నారు.

**బైట్ ... అమిత్ షా**

NSD

**EVM BALLOT PAPER**

ఈవీఎం బ్యాలెట్ పేపర్ల రూపకల్పన , ముద్రణ కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సవరించింది. బ్యాలెట్ పేపర్ల ను చదివేందుకు మరింత వీలు కల్పిస్తూ ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలను సవరించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించి , ఓటర్ల సౌలభ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మార్గదర్శకాల ప్రకారం , ఈవీఎం బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థుల ఛాయాచిత్రాలు ఇకనుంచి రంగులో ముద్రిస్తారు.

NSD

**NAIDU-YATRI SEWA DIWAS**

దేశ వ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలలో 'యాత్రి సేవా దివస్' కార్యక్రమాన్ని నిన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని హిండన్ విమానాశ్రయంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి... ఇది మంత్రిత్వ శాఖ పురోగతికి వేడుక అని అంటూ, ప్రతి ప్రయాణాన్ని సజావుగా చేయాలనే దాని నిబద్ధతను పునరుద్ధరించిందని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రయాణికులందరికీ ఉత్తమ ప్రయాణ అనుభవాన్ని , ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు ప్రభుత్వం నిరంతరాయంగా చేస్తున్న ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

NSD

**NADDA-PM EXHIBITION**

సమాజ సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించిన 'సేవా పక్వాడా 'లో దేశ ప్రజలంతా చురుగ్గా పాల్గొనాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి JP నడ్డా పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవిత విశేషాలను ప్రదర్శించే ఒక ప్రత్యేక ప్రదర్శనను నిన్న న్యూఢిల్లీలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ... సేవ పక్వాడలో భాగంగా , ఐదు రోజుల పాటు, పౌరులు ప్రతిరోజు ఒక గంట పాటు పరిశుభ్రతకు కేటాయించాలని మంత్రి కోరారు.

NSD

**GST REFORMS - TEXTILE**

ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు , ప్రధానమంత్రి నరేంద్రమోదీ తర్వాతి తరం GST సంస్కరణలను ప్రకటించారు. కాగా , ఈ నెల 3వ తేదీన GST కౌన్సిల్ పౌరుల జీవితాలను సులభతరం చేయడానికి అనేక రంగాలలో పన్ను రేట్లను తగ్గించినట్లు ప్రకటించడంతో ప్రధానమంత్రి దార్శనికత కార్యరూపం దాల్చింది. ఇందులో భాగంగా , జౌళి రంగంలో పన్నుల తగ్గింపు, సామాన్యులపై ఆర్థిక భారాన్ని తగ్గించింది. మానవ నిర్మిత ఫైబర్లు, నూలుపై 18, 12 శాతంగా ఉన్న సుంకాన్ని, ఇప్పుడు 5 శాతానికి తగ్గించారు. వస్త్ర రంగంలో ఈ హేతుబద్ధీకరణ ఖర్చును తగ్గిస్తుందని , డిమాండ్‌ను పెంచుతుందని , ఎగుమతులకు మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు.

NSD

**ASIA CUP CRICKET**

ఆసియా టి 20 కప్ క్రికెట్ లో భాగంగా , నిన్న దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్లో పాకిస్తాన్ 41 పరుగుల తేడాతో యు ఏఈ పై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. 147 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో , UAE జట్టు 17.4 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో , పాకిస్తాన్ భారత జట్టుతో పాటు సూపర్ ఫోర్ దశకు చేరుకోగా, UAE టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది.

కాగా, ఈరోజు జరిగే కీలకమైన గ్రూప్ బి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్-శ్రీలంకతో తలపడనుంది.

NSD

**MK MP-I 18.09.2025**

**PM-MP SWADESHI**

Prime Minister Narendra Modi has emphasised that the festive season

is also a time to reaffirm the mantra of Swadeshi. After laying the foundation stone and inaugurating development works at Dhar in Madhya Pradesh yesterday, Mr Modi urged citizens to ensure that whatever they buy or sell is made in India. Recalling Mahatma Gandhi's use of Swadeshi as a tool for independence, he said that it must now become the foundation of a developed India.

The Prime Minister explained that this will be possible only when people take pride in Swadeshi products. He encouraged citizens to choose Indian-made goods—whether small items, toys for children, Diwali idols, home décor, or larger purchases like mobiles, TVs, and refrigerators. He stressed the importance of checking whether a product is made in India, as buying Swadeshi keeps money within the country, prevents capital outflow, and contributes directly to national development.

Mr Modi highlighted that when essential goods are manufactured domestically, they generate employment for fellow citizens. With reduced GST rates coming into effect from 22nd September, coinciding with the start of Navratri, he urged everyone to purchase Swadeshi products and benefit from the revised rates.

**<><><>mk/PIB/0632hrs**

## RAJNATH SINGH MANTHAN 2025

Defence Minister Rajnath Singh will inaugurate the two-day national conference, MANTHAN 2025, in New Delhi today. The conference is being organised by the Directorate General of Defence Estates on the central theme of the Strategic Roadmap to Viksit Bharat @2047. It will focus on the evolving role of the Defence Estates Department in re-imagining defence land management, leveraging advanced digital tools and technologies and strengthening governance frameworks and sustainability. The meet will feature a series of insightful sessions and lectures by senior government officials and domain experts on topics crucial to the future of land management in the defence sector.

## PM MP VISIT

Prime Minister Narendra Modi launched the nationwide Swasth Nari, Sashakt Parivar Abhiyaan, and the 8th Rashtriya Poshan Maah campaign from Dhar in Madhya Pradesh yesterday. The Prime Minister laid the

foundation stone for the country's largest Pradhan Mantri Mega Integrated Textile Region and Apparel (PM MITRA) Park in the village of Bhensola in the district. He also transferred financial assistance to over 15 lakh women under the Matru Vandana Yojana. Addressing people on the occasion, the Prime Minister said, Swasth Nari, Sashakt Parivar Abhiyaan is dedicated to mothers and sisters, and it is for their bright future. He said, the government's aim is that not a single woman should fall prey to illness due to lack of information or resources.

**[S/B-PM-WOMEN HEALTH - ]**

**FIN MINISTER - GST REFORMS**

Union Finance Minister Nirmala Sitharaman has said that the new GST reforms will save the public around rupees two lakh crore by reducing taxes. Addressing the Outreach Programme on Next-Gen GST Reforms held in Visakhapatnam, today, the Union Minister detailed how the new two-slab tax system of 5% and 18%, reduce the burden on people over their daily essentials and aspirational goods benefiting the poor and middle class to a great extent. She further highlighted that the reforms will boost farmers' incomes, as well, by lowering taxes on agricultural related goods promoting farm modernisation. The Union Minister said, MSME and job-creating sectors will also benefit through reduced costs, providing enhanced opportunities. Sitharaman added that the GST reforms will enhance the purchasing power and contribute to the savings of common man across the country. Emphasising on the changes brought in she said, it reinforces Prime Minister Narendra Modi's vision and dream of achieving Viksit Bharat and Atma Nirbhar Bharat. Effective from September 22, 2025, the GST reforms simplify the tax structure and support economic growth. The Finance Minister expressed confidence that the historic tax overhaul will empower every citizen and strengthen India's economy. The event in Visakhapatnam focused on creating awareness and interaction around these landmark reforms.

**MK MP-I 18.09.2025**

**NAIDU-YATRI SEWA DIWAS**

Union Minister of Civil Aviation, K. Rammohan Naidu launched the initiative Yatri Sewa Diwas at airports across the country.

In a statement, the Civil Aviation Ministry said, the Yatri Sewa Diwas campaign underscores the government's continuous efforts to provide the best travel experience and world-class services to all passengers. It added that the occasion was marked by free medical check-ups and health awareness campaigns at airports, as part of the Swastha Nari, Sashakt Parivar Abhiyan.

Speaking at the launch event at Hindon Airport in Ghaziabad, Uttar Pradesh, Mr. Naidu emphasised that this initiative is both a celebration of the ministry's growth and a reaffirmation of its commitment to making every journey seamless and dignified.

He noted that the aviation sector sees every passenger as a priority and every journey as an opportunity to serve with dedication. Highlighting the unprecedented growth of the aviation sector, Mr. Naidu stated that, under the Regional Connectivity Scheme (UDAN), air travel in the country has become more available, accessible, and affordable. He also mentioned that very soon, all airports across the country will be Wi-Fi enabled.

**<><>CB/ARZOO/SAKLEN/0445HRS**

**MK MP-I 18.09.2025**

**GST REFORMS - TEXTILE**

On this Independence Day, from the ramparts of the Red Fort, Prime Minister Narendra Modi had announced the next generation of GST reforms. His vision was realized on the 3rd of this month, when the GST Council reduced tax rates in many sectors to ease the lives of citizens. Today, we take a look at the Textile Sector.

**[V/C- ENG-ROHAN=HIN- SAKLEN-GNR MAIL]**

***The big tax cut on the textile industry under the next generation reforms has eased the financial burden on the common man. The GST rates on Man-Made Fibres has been brought down to 5 percent from previously taxed 18 percent. While the GST on Man made yarns has been slashed from 12 percent to 5 percent. This rationalisation in the textiles sector is***

***expected to reduce cost, boost demand and support exports. Meanwhile, the GST on readymade garments that costs upto 2 thousand 500 Rupees per piece has also been reduced to 5 percent making fashion affordable and boosting demand. Talking to Media, a textile trader, Sushil Garodia has welcomed the move and said that this step will boost the textile sector as well as the nation's economy.***

**(BYTE https://x.com/ians_india/status/1963571975693242411)**

***The tax cut will make Indian garments affordable for middle class and lower income households. This will further revive demand, enhance export competitiveness in global markets and support India's ambition to become a global textile hub. With Saklen, Rohan for Akashvani News, Delhi.***

**<><>ROHAN/NITIKA/SAKLEN/2151**

**EC - EVM BALLOT PAPER**

The Election Commission has revised the existing guidelines under the conduct of elections rules, for the design and printing of EVM Ballot Papers to enhance their clarity and readability. The initiative is in line with the 28 initiatives taken by the commission in the past six months to streamline and improve election processes and enhance convenience for voters. As per the guidlines, the photographs of candidates will be printed in colour on the EVM Ballot Paper and the candidate's face will occupy three-fourths of the photo space for better visibility. To ensure uniformity, the names of all candidates and NOTA will be printed in the same font type for easy readability. The Commission informed that the upgraded EVM Ballot Papers will be used in the upcoming elections, starting with Bihar. The Election Commission has written a letter to the Chief Electoral Officers of all States and Union territories in this regard. The commision instructed that the names of not more than fifteen candidates shall be arranged on one sheet of a ballot paper and NOTA option will come after the last name of the panel.

**ASIA T 20 CUP CRICKET**

In Asia T 20 Cup cricket, Afghanistan will take on Sri Lanka in a

crucial Group B match in Abu Dhabi, UAE today. The match will begin at 8 PM Indian Time. Afghanistan absolutely have to win in order to make at the Super Four. Yesterday, Pakistan defeated hosts United Arab Emirates by 41 runs in their Group A match. Put into bat first, Pakistan posted 146 for 9 in their 20 overs, with the help of Fakhar Zaman's fifty. For the UAE, Junaid Siddique picked up four wickets.The match began after a one-hour rain delay.With this win, Pakistan advance to the Super Four stage alongside India, while the UAE exit the tournament.